ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

సాక్షినెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కాలేజీల్లో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీవీ రామన్ చిత్రపటానికి విద్యాధికారులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రామన్ ఎఫెక్ట్, అనువర్తనాలను పలువురు వక్తలు విశ్లేషించారు. భారతదేశం వైజ్ఞానిక రంగంలో ముందుకు సాగుతుందని పలువురు పేర్కొన్నారు. నిత్యజీవితంలో సైన్స్ వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించడానికి విద్యావైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పలువురు విద్యార్థులు ప్రతిభ కనబరచగా అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టుల మేళాను ప్రారంభించారు. ఆధునిక యుగంలో సైన్స్ లేని జీవితం ఊహించలేమని, జీవితంలో సైన్స్ పాత్ర కీలకమని, కొత్త పరిశోధనలు ప్రగతికి బాటలు వేస్తాయన్నారు. సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థుల్లో వైజ్ఞానిక దృక్పథం అభివృద్ధి చెందుతుందని వారిలో దాగిఉన్న సృజనాత్మకత వెలికి తీయవచ్చని తెలియజేశారు. వైజ్ఞానిక ప్రదర్శన వల్ల భావి శాస్త్రవేత్తలు రూపుదిద్దుకునే అవకాశం ఉందని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. సీవీ రామన్, సైన్స్ పరికరాల ముగ్గులు వేశారు. విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు, రంగోళి కార్యక్రమాలు నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిట్స్‌కు హాజరైన ముఖ్య అతిథులు విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ఉపయోగాల గూర్చి అడిగి తెలుసుకొని అభినందనలు తెలిపారు. సైన్స్ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.



శంకరపట్నం: మోడల్‌స్కూల్ విద్యార్థులు వేసిన సీవీ రామన్ చిత్రం, సైన్స్ పరికరాలు




శంకరపట్నం: వెంకటేశ్వర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో సైన్స్ డే



చిగురుమామిడి: చిన్నముల్కనూర్ మోడల్ స్కూల్‌లో సైన్స్ చిత్రాలను చూయిస్తున్న విద్యార్థులు


గన్నేరువరం: ఓవర్ హెడ్ ట్యాంక్ అలారం పరికరం తయారు చేసిన జంగపల్లి విద్యార్థులు


చొప్పదండి: మోడల్ స్కూల్‌లో విద్యార్థుల ప్రదర్శనలు


జమ్మికుంట: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మాట్లాడుతున్న వైస్ ప్రిన్సిపల్ ఓదెలుకుమార్


జమ్మికుంట: ప్రయోగాలను పరిశీలిస్తున్న ఎంఈవో హేమలత



ఆటోమేటిక్ రెయిన్ డిటెక్టర్, క్లాత్ కలెక్టర్ పరికరం తయారు చేసిన జంగపల్లి విద్యార్థులు


సైదాపూర్: వెన్నంపల్లి ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం


గన్నేరువరం: జంగపల్లిలో గుండె పనితీరు ప్రదర్శన


శంకరపట్నం: మొలంగూర్‌లో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న టీచర్లు

క్లుప్తంగా

కంప్యూటర్ అందజేత


కంప్యూటర్ అందిస్తున్న వెల్మ మల్లారెడ్డి

చొప్పదండి: రైతుల ఇబ్బందిని పరిష్కరించేందుకు మండల కేంద్రంలోని వ్యవసాయాధికారి కార్యాలయంకు కంప్యూటర్ బహూకరించామని జాతీయ ఉత్తమ పీఏసీఎస్ అవార్డు గ్రహీత వెల్మ మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం చొప్పదండి పీఏసీఎస్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కంప్యూటర్‌తో పాటు ఇతర పరికరాలను వ్యవసాయాధికారి వంశీకృష్ణకు అందించారు. అనంతరం మాట్లాడుతూ ఏవో కార్యాలయంలో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చి రైతుల సమస్యలను పరిష్కరించేందుకే కంప్యూటర్‌ను సొసైటీ తరుపున విరాళంగా అందించామన్నారు. ప్రభుత్వ పథకాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడానికి రైతులు ఇబ్బంది పడకుండా ఉండాలనేది తమ ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహేశ్ గౌడ్, సీఈవో తిరుపతిరెడ్డి, డైరెక్టర్లు నర్సయ్య, మల్లారెడ్డి, రాజిరెడ్డి, మల్లయ్య, కొమురయ్య, పద్మ, మాజీ అధ్యక్షుడు మల్లయ్య, కేడీసీసీబీ మేనేజర్ మనోజ్‌కుమార్, మహిపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వంటపాత్రలు పంపిణీ


వంటపాత్రలు అందిస్తున్న ఎంఈవో లక్ష్మీనారాయణ

శంకరపట్నం: మండలంలోని ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వం అందించిన వంటపాత్రలను శుక్రవారం మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. మధ్యాహ్నం భోజనం కోసం ప్రభుత్వం పాఠశాలలకు వంటపాత్రలను సమకూర్చిందన్నారు.

అన్నదానం

హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శ్రీ వాసవి అన్నపూర్ణ సేవ సమితి ఆధ్వర్యంలో అమావాస్య సందర్భంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరిశంకర్,నాయకులు గందె శ్రీనివాస్,నార్ల శ్రీనివాస్, నార్ల రాజేందర్, రేణిగుంట్ల సురేష్, నార్ల నారాయణ, క్యాస విజయ్, వెనిశెట్టి రమేష్, దేవి మల్లేశం, భూపతి లక్ష్మయ్య, భూపతి రాజన్న, ఎస్ఆర్పి, చంద్రగుప్త, తణుకు రవి, అక్కెనపల్లి శ్రవణ్, అయిత సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



చొప్పదండి: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అగ్నిమాపకదళ అధికారులు, సిబ్బంది శుక్రవారం అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సమావేశం నిర్వహించారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాల బారిన పడకుండా ఎలా వ్యవహరించాలో ప్రదర్శనలు ఇచ్చారు. చిన్నచిన్న జాగ్రత్తలతో ఆస్తి, ప్రాణ నష్టం నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది శశికుమార్, సతీశ్, నరేందర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

రక్షిత మంచినీటి సరఫరా యంత్రం ప్రారంభం

చొప్పదండి: మండలంలోని ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.రెండు లక్షలు విలువ చేసే రక్షిత మంచినీటి సరఫరా యంత్రాన్ని ఎంఈవో దీక్షితుల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. డబ్ల్యూడీడబ్ల్యూఎస్ ఎన్‌జీవో సంస్థ ద్వారా ఆర్‌వో ప్లాంటు మంజూరు కాగా ఎన్‌జీవో ప్రధాన కార్యదర్శి ఏ. జమున సంస్థ తరుపున వితరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఆర్‌వో ప్లాంటు ప్రారంభిస్తున్న ఎంఈవో శ్రీనివాస్

క్రీడలతో స్నేహభావం పెంపు

చొప్పదండి: గ్రామాల్లో క్రీడల నిర్వహణతో యువతలో స్నేహభావం, సోదరభావం పెంపొందుతుందని ఎలైట్ జిం నిర్వాహకుడు కొమ్ముల రమణారెడ్డి అన్నారు. పట్టణంలోని జిం పరిసరాలలో ఆయనతో పాటు సాయికృష్ణ నల్లపనేని ఆధ్వర్యంలో మూడు మండలాల బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంప్యూటర్ యుగంలో దేహదారుడ్యానికి క్రీడలు అవసరమని, యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు పోటీలు నిర్వహించామన్నారు. అనంతరం విజేతలకు గుర్రం సుజిత్‌రెడ్డి, కొమ్ముల రాజారెడ్డి బహుమతులు అందించారు. బ్యాడ్మింటన్ డబుల్స్‌లో గర్రెపెల్లి


బహుమతులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

విన్నర్, చొప్పదండి రన్నర్‌గా నిలిచాయి. సింగిల్స్‌లో మహేశుని మల్లేశ్, మనోహర్‌రెడ్డి విన్నర్‌గా నిలిచారు. కార్యక్రమంలో గోసికొండ అజయ్, కొండ సంతు, యామ మల్లేశ్, ఎలిగేటి అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే పురోగతి

మానకొండూర్: చదువుతోనే పురోగతి అని ఎంఈవో మధుసూదనాచారి అన్నారు. శుక్రవారం మానకొండూర్‌లోని రాజీవ్‌నగర్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం షహేనా సుల్తానా ఉద్యోగ విరమణ కార్యక్రమంలో మాట్లాడారు. పిల్లలు బడికి రాలేని పరిస్థితులున్నా రప్పించి విద్య అందించిన సహేనా సుల్తానాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల కోసం సొంత ఖర్చుతో అదనపు గది నిర్మించారని, పెద్ద చదువులకోసం ఫీజులు కట్టలేని పరిస్థితిలో తనను ఆశ్రయించాలని హామీ ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. హెచ్‌ఎం నిర్మించిన అదనపు గదిని ఎంఈవో ప్రారంభించారు. అనంతరం


షహేనా సుల్తానాను సన్మానిస్తు ఉపాధ్యాయులు

హెచ్‌ఎం పిల్లలు, కాలనీవాసులకు గిఫ్టులు అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనివాస్, గర్ల్స్ హైస్కూల్ హెచ్‌ఎం జ్యోతి, విద్యాకమిటీ చైర్మన్ మల్లయ్య, జీవన్‌రెడ్డి, ఉపాధ్యాయులు నిజాముద్దీన్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి

కరీంనగర్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడు చిట్యాల రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సకాలంలో స్కాలర్‌షిప్ విడుదల కాకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. స్కాలర్‌షిప్‌లపై ఆధారపడి చదువుతున్న పేద విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం శాతవాహన యూనివర్సిటీకి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ నాయకులు వినోద్, శివ, మధుకర్, శివసాయి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం రాష్ట్ర కళాకారుల వేదిక సంక్షేమ సంఘం మండలశాఖ ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షుడిగా మాజీ ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా చెరుకు సంజీవ్, చందబోయిన సంపత్, ప్రధానకార్యదర్శిగా గట్టు మొగిలి, కోశాధికారిగా ఎంద్రు అంజయ్య, సహాయకార్యదర్శులుగా పులి కిషన్, అందె హన్మయ్య, డైరెక్టర్లుగా విశ్వనాథ సత్యనారాయణ, మంద చంద్రయ్య, అందె రవి, బండారి సంపత్, కాటం సంపత్‌రెడ్డి, కోమటిరెడ్డి ముత్యంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల పరిశీలకులు తెలిపారు. రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన మాజీ జెడ్పీటీసీ అందె స్వామిని కళాకారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పెనుకుల తిరుపతి, నాయకులు కల్వల చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ సన్నీల్ల వెంకటేశం పలువురు పాల్గొన్నారు.

నియామకం


కొమురయ్య

శంకరపట్నం: ఆల్ ఇండియా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ సంఘం కరీంగనర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మండలంలోని వంకాయగూడెం గ్రామానికి చెందిన రౌతు కొంరయ్యను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కొత్త విజయ్‌భాస్కర్ తెలిపారు. జిల్లాలో ఐదేళ్లగా సంఘం బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి నియామకం చేశామన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు విజయ్‌భాస్కర్, గౌరవ అధ్యక్షుడు కుమార్, సలహాదారు పాశం యాదగిరికి కొమురయ్య కృతజ్ఞతలు తెలిపారు.

'బీజేపీ నాయకులు క్షమాపణలు చెప్పాలి'

చిగురుమామిడి: ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన జెండాను బీజేపీ నాయకులు కందపడేసి అవమానించడం సరికాదని ముదిరాజ్ సంఘం నాయకుడు గందె సంతోష్ శుక్రవారం ఖండించారు. చిగురుమామిడిలో గురువారం మాజీ జెడ్పీటీసీ కారు డిక్కీలోని జెండాలను బీజేపీ నాయకులు కిందపడేశారని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేదంటే త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీకి వ్యతిరేకంగా తగిన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందన్నారు.



సాగునీరు వృథా..

చెత్తతో నిండిన కాలువ
గట్టు పైనుంచి పారుతున్న సాగునీరు





మానకొండూర్: మానకొండూర్ గ్రామ శివారులోని డీబీఎం 2 ఎస్సారెస్పీ ఉపకాలువ ద్వారా శుక్రవారం సాగునీరు వృథాగా పోతోంది. ఉప కాలువ పరిధిలో మానకొండూర్, సదాశివపల్లి గ్రామానికి చెందిన రైతుల వ్యవసాయ భూములున్నాయి. ఈకాలువ ద్వారా పంట పొలాలకు సాగునీరు అందుతోంది. కాగా కొద్ది రోజుల నుంచి ఈకాలువ ద్వారా సాగునీరు వస్తుండగా శుక్రవారం రైస్‌మిల్ సమీపంలో కాలువలో చెత్త నిండి కరీంనగర్-వరంగల్ రహదారిపై నుంచి సాగునీరు వెళ్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. కొంత దూరంలో ఇళ్ల సమీపం నుంచి సదాశివపల్లికి చెందిన మహేందర్‌రెడ్డి వ్యవసాయపొలం వద్ద సాగునీరు కాలువగట్టు పైనుంచి పారుతోంది. దీంతో స్థానికులు సంబంధిత అధికారులపై మండి పడుతున్నారు. కాలువలో చెత్త నిండుకు పోయినా తొలగించక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక చేయూత

తిమ్మాపూర్: మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మడ్డి ఉమాసంపత్‌గౌడ్ దంపతులది పేద కుటుంబం, కూలీపనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరికి ఇద్దరమ్మాయిలు, మొదటి కూతురు వివాహానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని మండలంలోని కాంగ్రెస్ నాయకులు తెలుసుకున్నారు. మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాసరావు రూ.పది, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్.ఎల్ గౌడ్ రూ.ఐదు, మామిడి అనిల్ రూ.ఐదు, బుదారపు శ్రీనివాస్ రూ.ఐదు, గ్రామానికి చెందిన రాగుల పర్శరాములు గౌడ్ రూ.ఐదు, కర్ణబత్తుల మనోహర్ రూ.ఐదువేలు, గోపు మల్లారెడ్డి, కాల్వ మల్లేశం రూ.రెండువేల ఐదువందల చొప్పున్న మొత్తం కలిపి రూ.నలభై వేలు శుక్రవారం వధువు తల్లిదండ్రులకు అందించారు. కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటుందని శ్రీనివాస్‌రావు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సమ్మయ్య, కనకయ్య, కనుకరెడ్డి, మహేశ్, వెంకటేశ్, శ్రీధర్, ఆశిక్‌పాషా, కృష్ణగౌడ్, గుంటి మధుకర్, చిరంజీవి, బుర్ర వెంకటేశ్‌గౌడ్, తిరుపతి, రాజు, హరీష్, సందీప్ మండలంలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరల్డ్ టైలర్స్ డే


సన్మానిస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

ఇల్లందకుంట: వాసవీ క్లబ్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు వంగల ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గుండా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం వరల్డ్ టైలర్స్ డే నిర్వహించారు. కార్యక్రమం పురస్కరించుకొని మండలంలోని శ్రీరాములపల్లె గ్రామంలో మహిళా టైలర్ విజయలక్ష్మికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా వాసవీక్లబ్ డీసీ గుండా కేదారి, కోశాధికారి కండెం వేణు, క్లబ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.